**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

**<u>బులెటిన్ నెం. XXXIII/99/2022</u>**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 17.12.2022 (శనివారం) నుండి 21.12.2022 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో **అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి.** పగటి ఉష్ణోగ్రతలు 25-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 07-23 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు **ఐదు** రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 31-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17-21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో జొన్న, ప్రొద్దుతిరుగుడు, పెసర మరియు మినుము పంటలను విత్తుకోవాలి.

### వరి

- యాసంగిలో స్వల్ప కాలిక వరి రకాలతో నారు పోసుకోవడానికి అనుకూలం.
- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు ఉదయం నారుమడి నుండి నీటిని తీసివేయాలి మరియు వెంటనే నీరు పెట్టవలెను.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.
- వరిలో నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో చలి ప్రభావం వలన మొక్కజోన్నలో భాస్వరం లభ్యంగాక పోవడం వలన ఆకులు ఊదారంగులోకి మారును. భాస్వరంలోప లక్షణాలు గమనించినట్లైతే నివారణకు 10 గ్రా. 19-19-19 లేదా డి.ఎ.పి మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

## ప్రత్తి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో, నివారణకు 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఎసిటామిప్రిడ్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఇండాక్సాకార్బ్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్లోరోపైరిఫాస్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + ప్రొఫెనోఫాస్ లేదా 0.5 మి.లీ. థయోమిథక్సిమ్ + లాంబ్డాసైహలోత్రిన్ లేదా 1.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ + ప్రొఫెనోఫాస్ లేదా 1.0 గ్రా. ఇండాక్సాకార్బ్ + ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## జొన్న

- ప్రస్తుత పరిస్థితులలో జొన్నలో పేనుబంక ఆశించే అవకాశం ఉంది. నివారణకు మిథైల్ డెమటాన్ లేదా డైమిథోయేట్ లేదా మలాథియాన్ 5 % 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

## కంది

- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- కందిలో గొడ్డుమోతు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండిజిమ్ 1 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.

**శనగ**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో శనగ లో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. నివారణకు 1.5 గ్రా ఎసిఫెట్ లేదా 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.**

**కుసుమ**

- **కుసుమలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 2.0 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో **కొమ్మ మరియు కాయతొలుచు పురుగు** గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో **బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది.** దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. **ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.**

**మామిడి**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లేదా 2 మి.లీ డైమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231